31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 24 మార్చి 2026 పేజీలు : 8

### బాధితుల సమస్యలకు

## తక్షణ పరిష్కారానికి చర్యలు

**జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 23 :**బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నా మని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ -2లో



## సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించేలా అధికారులంతా పని చేయాలి

- **భక్తులు మెచ్చేలా అన్ని వసతులు కల్పించాలి**
- **ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలి..**
- **కలెక్టర్ చిత్రా మిశ్రా..**
- **ఇల్లందకుంటలో సీతారామ కళ్యాణ మహోత్సవం ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 23 :** అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ఈ నెల 27వ తేదీన సీతారామ కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అధికారు లందరూ పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఇల్లందకుంట తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖ ల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. రూట్ మ్యాప్ ను స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని -2లో



### చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు

## సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

- **కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు భక్తులకు సమగ్ర సౌకర్యాలు.**
- **కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 23:** కొండగట్టు శ్రీ చిన్న హను మాన్ జయంతి ఉత్సవాలకు వచ్చే భక్తుల కు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించా లని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కలిసి వివిధ శాఖల అధికారులతో శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏ ర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి 3వ తేదీ వరకు కొండగట్టులో నిర్వహించనున్న ఉత్సవాలకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, భక్తులు ప్రయాణించే మార్గాల వెంట చలివేంద్రాలను ఏర్పాటు చేయా లని సూచించారు.వివిధ ప్రాంతాల నుం డి వచ్చే -2లో

### ఆల్ఫోర్స్‌లో అలరించిన

## వార్షికోత్సవ వేడుకలు

**-హాజరైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్, మార్చి 23 :** హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అల రించాయి. ఉత్తమ విద్యార్థులను ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి, మునిసిపల్ చైర్ పర్సన్ రోంటాల సుహాసిని జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది వార్షికోత్సవ వేడుకలను సమ్మాన్ పేరుతో నిర్వహించామని అన్నా రు. హుజురాబాద్ పట్టణంలో మంచి విద్యా అవకాశాలను విద్యార్థులకు అందజేయాలనే సంకల్పంతో తమ పాఠశాలను ప్రారంభించామని వివరిం చారు. రెండేళ్లలోనే -2లో

### పదో తరగతి పరీక్షా కేంద్రాలు

## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్: మార్చి, 23 :** కరీంనగర్ సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తిరుమల నగర్ లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సోమవారం నిర్వహిస్తున్న ఇంగ్లీష్ పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, ప్రథమ చికిత్స, మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి -2లో

## పైడిమడుగు పిఏసిఎస్‌కు కలెక్టర్ అభినందనలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మార్చి 23 :** జాతీయ స్థాయిలో మూడో స్థానంలో ఉత్తమ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంగా అవార్డు పొందిన జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ పైడిమడుగు పిఏసిఎస్ సంఘం ఆధ్వర్యంలో రైతులకు మరిన్ని సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్,పైడి మడుగు సంఘం పర్సన్ ఇన్ ఛార్జ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ అసద్, కార్యదర్శి రాజేందర్,శ్యామ్ సుందర్,అనిల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ఇమ్రాన్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,మార్చి 23 :** జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ ఎన్నికల కమిషనర్ గా నియమితులైన సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇమ్రాన్, ఎన్ఆర్ఐ సెల్ నాయకులు షేక్ ముజఫర్‌లను సోమవారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇమ్రాన్, ఎన్ఆర్ఐ సెల్ నాయకులు షేక్ ముజఫర్ లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రహేమనియా మస్జిద్ అధ్యక్షులు సయ్యద్ అఖిల్, మాజీ కౌన్సిలర్ షకీల్ పాట్వరి, నాయకులు షజ్జి ఫెరోజ్, ఇమ్రాన్ ఖాన్, మూర్తుజా, సయ్యద్ అసిఫ్, ముక్తర్, షాదబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న పది పరీక్షలు

**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 23 :** జగిత్యాల జిల్లాలో జరుగుచున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి – 26 లో సోమవారం మూడవ రోజు ఇంగ్లీష్ పేపర్ (68) రెగ్యులర్ పరీక్ష కేంద్రాలలో మొత్తం 12689 విద్యార్థులకు గాను 12677 విద్యార్థులు హాజరయ్యారు.(12)మంది విద్యార్థులు గైరహాజర య్యారు. విద్యార్థుల హాజరు శాతం 99.91శాతం గా నమోదైంది. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ (2), జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత (2), జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము (6) పరీక్ష కేంద్రాలను, ప్రభుత్వ పరీక్షల జిల్లా సహాయక పరిశీలన అధికారి,ఫ్లయింగ్ స్క్వాడ్ (42)కేంద్రాలను సందర్శించారు.

## హుజురాబాద్‌లో సివిల్ సప్లై అధికారుల దాడులు

**-సిలిండర్లు స్వాధీనం**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 23 :** నిబంధనలకు విరుద్ధంగా వాణిజ్య కేంద్రాలలో డొమెస్టిక్ ఎల్పిజి సిలిండర్ లను వినియోగిస్తున్న వారిపై సోమవారం దాడులు నిర్వహించి సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలో 12 వ్యాపార కేంద్రాలలో హోటలలో దాడులు చేసి 22 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్టు సివిల్ సప్లై అధికారులు తెలిపారు. ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో సిలిండర్ల కొరత ఉన్న విషయం తెలిసిందే. ప్రభుత్వం కమర్షియల్ సిలిండర్ లను నిలిపివేసింది. దీంతో హోటళ్ల నిర్వాహకులు డొమెస్టిక్ సిలిండర్లను ఉపయోగిస్తున్నారు.దీనిపై అధికారులు 6ఎ కేసు నమోదు చేశారు.

### చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు

# సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**భక్తుల కోసం 7 వాహన పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తూ, నీడ, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో సరిపడ లైటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

**దీక్షపరులు, భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు**

కాలి నడకన వచ్చే దీక్ష భక్తులకు ఉపశమనం కలిగించే ఏర్పాట్లు చేయాలని, మాల ధారణ తీసివేత, కేశ ఖండన, కోనేరు ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కేశ ఖండన కేంద్రాలు, షవర్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భద్రత కోసం 64 సీసీ కెమెరాలను ఏర్పాట్లు, అత్యవసర వైద్య సేవల కోసం మెడికల్ క్యాంపులు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఉత్సవాల సమయంలో పరిశుభ్రతను కాపాడేందుకు అవసరం మేరకు పారిశుద్ధ్య కార్మి కులను నియమించాలని తెలిపారు. కోనేరులోని నీటిని శుభ్రపరచాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల కోసం అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు పేర్కొన్నారు.

**భక్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు...**

రాత్రివేళల్లో నడిచి వచ్చే భక్తులకు రేడియం స్టిక్కర్లు పంపిణీ చేయాలని, పోలీస్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని, కార్యక్రమాల సమన్వయ బాధ్యతలను జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి చూడాలని భక్తులకు ప్రసాదం అందించేందుకు తగిన సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఆర్డీవో పి. మధుసూధన్, ఆలయ ఈ.ఓ అంజనా రెడ్డి, వివిధ స్థాయిల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించేలా

# అధికారులంతా పని చేయాలి

**మొదటి పేజీ తరువాయి....** కలెక్టర్ ఆదేశం చారు. తాగునీటి వసతి, క్యూ లైన్లు, మొబైల్ టాయిలెట్లు, ట్రాఫిక్ క్లియరెన్స్, టెంట్ల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పార్కింగ్ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూసి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆలయ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి అధికారులు రోడ్లను చదును చేయాలని గుంతలు ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు.మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ ౘ బి, విద్యుత్, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి కళ్యాణ మహోత్సవాన్ని కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించాలని సూచించారు. రహదారులను పరిశుభ్రంగా ఉంచి, అవసరమైన చోట విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రముఖులకు ప్రత్యేక ప్రోటోకాల్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కలెక్టర్ స్వయంగా కళ్యాణం జరిగే ప్రదేశాన్ని సందర్శించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆలయాన్ని దర్శించి పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని డీఎస్పీ మాధవికి ఆదేశాలు జారీ చేశారు. మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులు ఉక్కపోతకు గురి కాకుండా ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని, తాగునీటి కోసం పెద్ద సంఖ్యలో ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. నాలుగు నుండి ఐదు అంబులెన్సులు ఏర్పాటు చేయాలని అదేవిధంగా, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి, సిబ్బందిని పెద్ద సంఖ్యలో నియమించాలని, పార్కింగ్ స్థలాల్లో వాహనాలను సక్రమంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆలయంలో భక్తులు ప్రశాంతంగా స్వామి వారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అదేవిధంగా సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని వేలాది మంది భక్తులు తిలకించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జమ్మికుంట చౌరస్తాలో ప్రజలు భక్తులు ఇబ్బందులు పడకుండా రోడ్డుపై గుంతలు పూడ్చి చదును చేయాలని కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మి కిరణ్ హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు డిఎస్పి మాధవి కమిషనర్ ఆయాజ్ ఆర్ అండ్ బి ఈఈ నరసింహ చారి తహసిల్దార్ భాస్కర్ ఎంపీడీవో రాజేశ్వరరావు తోపాటు అధికారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్‌లో అలరించిన...

**మొదటి పేజీ తరువాయి....** పూర్తిస్థాయిలో అడ్మి షన్స్ సాధించామని, తల్లిదండ్రులకు తమ అల్ఫోర్స్ విద్యాసంస్థల పైన ఉన్న మంచి నమ్మకమే దీనికి కారణం అని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వ చ్చే ఏడాది విద్యార్థులకు మరింత మెరుగైన సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. అలాగే ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎక్కడ చదివినా మంచి మార్కులు సాధించి ఐఐటి, ఎన్ఐటి లు సాధిస్తున్నారని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ రోంటాల సుహాసిని మాట్లాడుతూ తాను ఆల్ఫోర్స్ పూర్వ విద్యార్థినినే అని, తను చదువుకున్న విద్య సంస్థకు ముఖ్యఅతిథిగా రావడం తనకు గర్వకారణంగా ఉందని విద్యార్థులు మరింత కష్టపడి చదివినప్పుడే మంచి మార్కులు సాధించి గొప్ప గొప్ప విజయాలు సాధిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అందరిని అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్, క్రీడా సాంస్కృతిక రంగాల్లో సాధించిన విజయాలను ఏఐ సాంకేతికత ద్వారా తల్లిదండ్రులకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పదో తరగతి పరీక్షా కేంద్రాలు

# తనిఖీ చేసిన...

**మొదటి పేజీ తరువాయి...** అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

**అడిషనల్ కలెక్టర్ తనిఖీ....**

హౌసింగ్ బోర్డు కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కుమర్వాడి), సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తనిఖీ చేశారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేశారు.పదవ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని,ఎక్కడా తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వసతులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

# బాధితుల సమస్యలకు...

**మొదటి పేజీ తరువాయి...** అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్టపరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# మున్నూరు కాపుల దినోత్సవంగా శ్రీరామ నవమి

**-రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి అశోక్ కుమార్**




**చురకలు విలేకరి, జగిత్యాల,మార్చి 23 :** శ్రీరామ నవమి పండుగను మున్నూరు కాపుల దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జెనరల్ హరి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని పటేండ్లవాడలో హరి నర్సయ్య పటేల్, పుప్పాల నారాయణ పటేండ్ల స్మారక భవన్ సమావేశం మందిరం లో ఆయన విలేకరుల తో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రము లోనే ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గం త్రేతా యుగం, ద్వాపర యుగాల నుంచి తమ కుల మూల పురుషుడు జనక మహారాజు కూతురు తమ ఆడ బిడ్డ సీతాదేవి కళ్యాణం రోజును మున్నూరు కాపుల దినోత్సవం గా జరుపుకున్నారనే విషయంలో పౌరాణిక,చారిత్రక ఆధారలున్నాయన్నారు. మున్నూరు కాపులను బీసీ డి గ్రూప్ నుంచి ఏ గ్రూప్‌కు మార్చాలని బీసీ కమిషన్ కు, మున్నూరు కాపుల కోసం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు వినతి పత్రం సమర్పించామన్నారు. బడుగు, బలహీన వర్గాల బాపుగా ప్రజల్లో కొనియాడబడిన స్వర్గీయమాజీ ఎమ్మెల్యే కొమరెడ్డి రాములు విగ్రహంను హైదరాబాద్ రవీంద్రభారతి కూడలిలో పెట్టించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సమావేశంలో జిల్లా మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్రఅధ్యక్షులు ఆరె దశరథం, కార్యదర్శి మహేందర్,రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత రెడ్డి,మాజీ కౌన్సిలర్ కూసరి అనిల్ కుమార్,జగిత్యాల క్లబ్ మెంబర్ పుప్పాల నర్సింగా రావు, జిల్లా నాయకులు పుప్పాల గంగాధర్, తాడేపు రమణ, లైశెట్టి వెంకట్, పుప్పాల కిషోర్ కుమార్, అడప గంగారామ్,బత్తుల శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తత తప్పనిసరి

**-భూముల కొనుగోలులో జాగ్రత్తకు సూచనలు**



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 23 :** కొందరు దళారులు నకిలీ పత్రాలతో భూములు విక్రయించి కొనుగోలుదారులను ముప్పు తిప్పలు పెడుతున్న సంఘటనలు జరుగుతు న్నాయి.అ భూమికి హక్కుదారు నేనే అంటూ మరొకరు రావడం,కొన్న వారు కోర్టులను ఆశ్రయించడంతో ఆర్థికంగా నష్ట పోవడమే కాకుండా అధికారుల చుట్టూ తిరుగడం మామూలై పోయింది. భూమి కొనుగోలులో తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఇబ్బందులు ఉండవని అందుకు సూచనలను కొనుగోలు దారుల అప్రమత్తత కోసం సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్ ఇలా వివరించారు.స్థలం కొనుగోలు చేసే ముందు ఒరిజినల్, లింక్ డాక్యుమెంట్లు తప్పనిసరిగా కావాలని అడిగి తీసుకొని పరిశీలించుకోవాలి.భూమి నిషేధిత జాబితాలో ఉందా అనేది తహసీల్దార్ కార్యాలయంలో చూసుకోవాలి.ఆ భూమిపై అప్పటివరకు జరిగిన లావాదేవీలను కేవలం డాక్యుమెంట్‌లో ఉన్న నెంబర్, రెవిన్యూ రికార్డ్‌లో ఉన్న సర్వే నెంబర్ ఒకటేనా అనేది చూసుకోవాలి.అలాగే కొనుగోలు భూమి విస్తీర్ణం,హద్దులు, ప్లాట్ నెంబర్ సూచించే ఈసి పొంది దాని ద్వారా అ భూమి వివరాలు సరి చూసుకోవాలి.వారసుల నుంచి భూమి కొనుగోలు చేస్తే పట్టాదారు మరణ ధ్రువీకరణ పత్రం,వారసుల ధ్రువీకరణ పత్రం సరి చూసుకోవాలి.మీ సేవ, రిజిస్ట్రేషన్,తహసీల్దార్ కార్యాలయాల నుంచి నకలు పత్రాలు తీసుకొని అమ్మకం దారు ఇచ్చిన ఒరిజినల్ పత్రాలతో సరి చూసుకోవాలి.ఆస్తిపై హక్కులు కల్గిన వారసులందరూ సమ్మతించిన ట్లుగానోటరీ అఫిడవిట్,అలాగే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పై వారి సంతకాల ద్వారా నిర్ధారించుకోవాలి. పవర్ ఆఫ్ ఆటార్నీ అయితే చేసిన వ్యక్తి ని నిర్ధారించుకోవాలి.అతను జీవించి ఉన్నాడా? తెలిసికోవాలి.సర్వే చేయించి ఆ కొనుగోలు చేసిన భూమి /ప్లాట్ చుట్టు ప్రక్కల హద్దు రాళ్లు పాతించాలి.

# సహకారసంఘలో బకాయిలు వెంటనే చెల్లించాలి

**-జిల్లా సహకారకేంద్ర బ్యాంక్ సేల్ అధికారి కె. వంశి కృష్ణ**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (23) :** సహకారసంఘలో బకాయిలు వెంటనే చెల్లించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహకారకేంద్ర బ్యాంక్ సేల్ అదికారి కె. వంశి కృష్ణ అన్నారు. సోమవారం ప్రాథమిక సహకార సంఘం యామాపూర్, ద్వారా తీసుకొని వాయిదా బకాయి దారులు, వారు మార్ట్ గేజ్ చేసుకున్న సమానికి చెల్లించని భుములను, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సేల్ అదికారి కె. వంశి కృష్ణ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితి యామాపూర్, వేములకుర్తి అప్పుదారులు తనఖ పెట్టిన భూములను బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఇట్ట బహిరంగ వేలం దారులు తమ అప్పులు చెల్లించగా సహకార సంఘం ద్వారా తీసుకున్న అప్పుదారులు తము అప్పుల ను సకాలంలో చెల్లించి, సహకార సంఘం అభివృద్ధికి తోడ్పాలన్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి శ్రీనివాస్, బ్యాంక్ మేనెజర్ రామకృష్ణ సూపర్వైజర్ మారుతి, సంఘ కార్యదర్శి నేమూరి మహేంధర్ సంఘ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 23 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారుల ను అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తా రని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలం గా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారా నికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరిం




చాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్ర మానికి మొత్తం 46ఫిర్యాదులు,వినతులు వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులను పరిష్క రించే విధంగా తగు చర్యలు తీసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు బి.ఎస్.లత, బి.రాజగౌడ్, ఆర్డీవోలు, వివిధ శాఖల జిల్లాస్థాయి అధి కారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్ళకుండా బిజెపి నాయకుల అరెస్ట్




**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి(23) :** తెలంగాణ రాష్ట్ర బిజెపి శాఖ తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి పిలుపు మేరకు ఇబ్రహీంపట్నం మండల బిజెపి నాయకులు పోవడానికి ప్రయత్నిస్తుండగా సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. 6గ్యారంటీలఅమల్లో కాంగ్రెస్‌ప్రభుత్వం విఫలమైంది అని ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి అన్నారు. చేతకాని ప్రభుత్వం రైతులకు రైతు రుణమాఫీ ఎగ్గొట్టి రైతులకు రైతుబంధు ఎగ్గొట్టి మక్కా పంట చేతికొచ్చిన ఇంతవరకు కొనుగోలు ప్రారంభించకపోవడం దురదృష్టకరం మన్నారు. హామీని నిలబెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టుల ద్వారా నిజలు అపలేరని కాంగ్రెస్ ప్రభుత్వన్ని నిలదిశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కలిసి జీవన్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం డబ్బ గ్రామనికి చెందిన,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశేట్టి జివన్ సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి తాటిపర్తి జివన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీలో తన అదర్శంగా చేసు కుని పార్టీలో పనిచేస్తున్న మనీ తమరు పార్టీని విడద్దని కోరారు. ఇబ్రహింపట్నం మండలంలోని పలు సమస్యలు పైన మాజీమంత్రి అరాతిశారు.

## రైతులకు ఉచితంగా విత్తనాల పంపిణీ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లోని రైతు వేదికలో సోమవారం హర్టికల్చర్ ద్వారా ఉచితంగా రైతులకు 5రకాల విత్తనాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో వ్యవసాయశాఖ అధికారి అకు రాజ్ కుమార్,హర్టికల్చర్ అదికారి శ్రీలత మండల ఎఇఓలు రవళి,సాగర్,వినోద్,సాయికృప,రైతులుతదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడికి సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,మార్చి 23 :** మెట్‌పల్లి మండల వెంపేట్ గ్రామాల్లో పద్మశాలి సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన రాముల పురుషోత్తం ను సోమవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,విజయ సాయి స్కూల్ కరస్పాండెంట్ పుల్ల ప్రతీప్ గౌడ్ మరియు మిత్ర బృందం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుల్ల శేఖర్ గౌడ్,మార్కెట్ కమిటీ సభ్యులు పల్లి శేఖర్ గౌడ్,వార్డ్ మెంబర్ దశకంట రాజు, ముత్యం రెడ్డి,ధర్మరాజు,పెద్ది శ్రీను,కొట్టాల శ్రీనివాస్,మ్యాడపు శేఖర్,అలీ,ఇప్ప జలందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపకార వేతనాలు,ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయాలి

## -జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఏబీవీపీ విద్యార్థులు ధర్నా

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 23 :** విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్,ఉపకార వేతనాలను విడుదల చేయాలని సోమవారం కొత్త బస్టాండ్ సర్కిల్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు బైఠాయించి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాల విడుదలలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణిపై ఏబీవీపీ విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తలకు దారి తీసింది.జగిత్యాల పట్టణంలోని కొత్తబస్టాండ్ సర్కిల్ వద్ద



ఏబీవీపీ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో నాలుగు వైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోవడంతో విషయం తెలుసుకున్న జగిత్యాల పట్టణ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. అయితే విద్యార్థులు కొద్దిసేపు ఆందోళన విరమించకపోవడంతో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులను పోలీసులు పట్టుకుని తమ వాహనాలలో పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో కొత్త బస్టాండ్ సర్కిల్ వద్ద కొద్దిసేపు అసలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. అనంతరం ఏబీవీపీ విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపకార వేతనాలను,ఫీజు రియం బర్స్మెంట్‌ను విడుదల చేయక పోవడం తో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యా లు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వాపోయారు. వెంటనే బకాయిలను విడుదల చేయాలని ఏబీవీపీ విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో ఏబీవీపీ విద్యార్థి సంఘాల నాయకులతో పాటు కళాశాలకు చెందిన విద్యార్థినిలు పాల్గొన్నారు.



# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

## -జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 23 :** పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహిస్తామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా సోమవారం జగిత్యాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్న పత్రాల భద్రత,హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ వి ద్యార్థుల



కు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు.పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోట్యు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించ రాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు.పరీక్షలు నిబద్ధతతో, భాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ పరిశీలనలో డిఈఓ కె. రాము, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం ప్రియులకు సామాజిక సేవ శిక్ష

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, మార్చి 23 :** కరీంనగర్ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడి,ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడి పోలీసులకు పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు కోర్టు వినూత్న శిక్ష ఖరారు చేసింది.నిబంధనల అతిక్రమణకు గానూ విధించిన జరిమానా చెల్లించడంలో విఫలమైనందుకు,సదరు వ్యక్తుల ఇద్దరికీ,ఒకరికి 03రోజుల సామాజిక సేవ, మరొకరికి 06 రోజుల పాటు పోలీసుల పర్యవేక్షణలో సామాజికసేవ చేయాలని కోర్టు ఆదేశించింది.

**కేసు వివరాలు:**

రాజస్థాన్ కు చెందిన, కరీంనగర్ లో నివాసముంటూ, హోటల్ లో పనిచేస్తున్న చెందిన తేజ్ సింగ్ (35) ను, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఘటనలో సోమవారం కరీంనగర్ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్



క్లాస్, డాక్టర్ ఈదుల లక్ష్మీ విచారించారు. విచారణ అనంతరం నిందితుడికి రూ. 2,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. అయితే, నిందితుడు జరిమానా మొత్తాన్ని చెల్లించలేకపోయాడు. దీంతో కోర్టు ఆదేశాల మేరకు, నిందితుడు మార్చి 23 నుండి మార్చి 27 వరకు (3 రోజుల పాటు) మరియు తిమ్మాపూర్ కు చెందిన బోనాల సాయికృష్ణను కూడా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఘటనలో విచారించి 5000 జరిమానాతో పాటు, 06 రోజుల పాటు కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సామాజిక సేవ చేయాల్సి ఉంటుంది. సంబంధిత పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఈ శిక్షను అనుభవించేందుకు నిందితలు అంగీకరించి హాజరయ్యారు.

**పోలీస్ కమీషనర్ హెచ్చరిక:**

"ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరి భద్రత కోసమే రూపొందించబడ్డాయి. నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, జరిమానాలు లేదా కోర్టు ద్వారా ఇటువంటి కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని" కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఈ సందర్భంగా ప్రజలను హెచ్చరించారు.



# మొక్కట్రావుపేట బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునిగా మల్లేష్



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,మార్చి,23 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా సోమవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు యాగండ్ల మల్లేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు,బి ఆర్ ఎస్ మండలశాఖ ప్రకటించింది.నూతన గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎనన్నికైన మల్లేష్ ను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, చల్లూరి రామచందర్ గౌడ్, జూపాక కుమార్, పత్తిపాక వెంకటేష్, మూగల సత్యం, కొప్పుల సురేష్, బాలసాని సత్యం, పర్ష కోటయ్య, రంగు తిరుపతి గౌడ్, జగడం కోటి,యాగండ్లతిరుపతి బుద్ధి మల్లేష్, కొప్పుల రత్నం, కొప్పుల బాపు, మల్యాల అంజి, బండారి బొందయ్య, కొప్పుల ఏలియా, కొప్పుల విజయ్, మల్యాల భీమయ్య, బోరే భీమయ్య, రాజనాల సురేష్, మేకల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున గంగామాత ఆలయ హుండీ లెక్కింపు





**చురకల విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (23) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామ గోదావరి నది పైన ఉన్న మల్లికార్జున స్వామి ఆలయ హుండి లెక్కింపు సోమవారం జరిగింది.రుపాయలు 35,317 ల ఆదాయం వచ్చినది మిశ్రమి బంగారం రెండు గ్రామలు ఎనిమిది వందల మిల్లీగ్రాము మిశ్రమ వెండి వచ్చినది. ఈ కార్యక్రమము దేవాదాయి దర్మదాయి శోఖ జగిత్యాల డివిజన్ పరిశీలకులు ఎం రాజమెగి , ఇఓ ఎం విక్రమ్ ,ఆలయి చెర్మెన్ నాచుపల్లి రాజుకుమార్, సర్పంచ్ కల్లెడ గంగాధర్, దర్శకర్తలు గంగాఖర్, బాగ్యలక్ష్మి నర్సమ్మ అర్చకలు ఓంకార్ శర్మీ సిబ్బంది శివకారత్. రాజెందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25న వెల్గటూర్ పిఎచ్‌సిలో ప్రత్యేక వైద్య శిబిరం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 23 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి ఆదేశాల మేరకు వెల్గటూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 25బుధవారం ప్రత్యేక వైద్యులచే ఉచితవైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి తెలిపారు ఉదయం 9:00గంటల నుండి జనరల్ మెడిసిన్, గైనకాల జీ,చిల్డ్రన్,డెంటల్, ఆర్థోపేడిక్,కంటి స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులో ఉంటారని, ఈ ప్రభుత్వ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవా లని ప్రజలను కోరారు.

# భగత్‌సింగ్ రెవల్యూషన్ సంఘం ఆధ్వర్యంలో వీరులకు ఘన నివాళులు

**చురకలు విలేఖరి,మందమర్రి, మార్చి 23 :** భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం ఆధ్వర్యంలో సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి పురస్కరించుకొని వీరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రెవల్యూషన్ సంఘం అధ్యక్షుడు ఎండి అక్బర్ ఖాన్, వ్యవస్థాపకులు అనిల్ భగత్, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు కలిసి త్యాగ ధనులు రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, సీనియర్ జర్నలిస్ట్ ఎండి మునీర్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గండ్ల సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కడారీ శ్రీధర్ లు మాట్లాడుతూ మందమర్రి పట్టణానికి చెందిన భగత్ సింగ్ రెవల్యూషన్ స్వచ్ఛంద సంఘం



దశాబ్దనర కాలంగా అన్నదానం, మెగా రక్తదాన శిబిరాలు, అత్యవసర సమయంలో రక్తదానం, వైద్య శిబిరాలు, అనాధ మృతదేహాలకు అంతక్రియలు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 50000కు పైగా నోట్ పుస్తకాలు, పదోవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్, మండుటెండలు బాటసారిల కోసం చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ, విదేశీ ప్రతినిధులతో ఇంజినీరింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సులు, తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర, ఓటు హక్కు పై 5లక్షల కరపత్రాల పంపిణీ, సామాజిక స్పృహతో సామాజిక సమస్యల పై స్పందిస్తూ అందరి హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. అక్బర్ అనిల్ కలిసి భగత్ సింగ్ రెవల్యూషన్ సంఘం ఏర్పాటు చేసి నిర్వహించిన అనేక సేవా కార్యక్రమాలకు గాను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కలెక్టర్లు, మంత్రులు, ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా, ఉత్తమ స్వచ్ఛంద సేవకులుగా 25కు పైగా ఈ ప్రాంతానికి అవార్డులు రావడం జరిగింది అంటే ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం అనిల్ భగత్, అక్బర్ ఖాన్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అంటే పోరాట స్ఫూర్తి అని అన్నారు. దేశం కోసం బలిదానం చేసిన వీరుల త్యాగం మరువలేనిది అని అన్నారు. భారత్ ప్రజానికానికి త్యాగమూర్తులు ఇచ్చిన సందేశం విప్లవం అంటే బాంబులు తుపాకులు మాత్రమే కాదని విప్లవం అంటే మార్పు అని, విప్లవం అంటే అణచివేతలు, అక్రమాలను ప్రశ్నించడం అని అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్, రాజేంద్ర లాహిరి, చంద్రశేఖర్ అజాద్, ఠాకూర్ రోషన్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి వీరులు మరణించి వందేళ్లు కావస్తున్నా దేశ యువతలో నేటికి సజీవంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజు, శ్రీనివాస్, జీడి సారంగం, ఎండి జుబేర్, జిలకర సంపత్, మండల రాజు, గడ్డం కృష్ణకాంత్, డి.జీ చొప్పదండి స్వామి, దూడపాక శ్రీనాథ్, మర్రి మహేష్, బాబా, వెంకటేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# రైతుల ముఖాల్లో ఆనందం చూడడమే సిఎం రేవంత్ రెడ్డి ధ్యేయం

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య**

**-తొలి విడత ఎకరా వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమ**

**-సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 23 :** రైతుల ముఖాల్లో ఆనందం చూడడమే రైతు పక్షపాతి అయిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య రైతు జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాసరెడ్డి లు అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి విడత రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ. 6 వేలు చొప్పున రైతుల బ్యాంక్ అకౌంట్‌లలో ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి ఎకరా వరకు భూమి ఉన్న రైతులకు సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన సందర్భంగా రైతు భరోసా నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ చేసినందుకు వారు సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 68,89,955 మంది రైతులకు సంబంధించి మొత్తం 57.44 లక్షల ఎకరాలకు రూ.3,446.94 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు, అకౌంట్‌లలో రైతు భరోసా పథకం కింద మొత్తం రూ. 9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. తొలి విడతలో ఎకరా వరకు భూమి ఉన్న రైతులకు రైతు భరోసా నిధులు జమ కానున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, సర్పంచులు బాపురెడ్డి కిషన్ , ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఏ ఎం సి డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి, గణపతి నాయక్ సూడిది రాజేందర్ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి రాయిశం గుప్తా రాములు బండారి బాల్రెడ్డి నంది కిషన్ గోగూరి శ్రీనివాస్ రెడ్డి సాయి ప్రేమ్ గుర్రాల రాజిరెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుంభాల సుధాకర్ రెడ్డి సిరిపురం మహేందర్ మూర్తి వెంకటేష్,సంతోష్ జనార్ధన్ వంగ శ్రీకాంత్ రెడ్డి సూర వెంకటీ , ఎల్లా గౌడ్ బాలచందర్ యాదవ్, ఇమామ్ బాయి చందు జంగ బుచ్చిరెడ్డి బాబాన్న ,కస్తూరి ప్రవీణ్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ రమేష్ గౌడ్ గుడ్ల శ్రీనివాస్ చెరుకు ఎల్లన్న యాదవ్ సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# 'చలో అసెంబ్లీ'కి తరలి వెలుతున్న బిజెపి నేతల అరెస్ట్

**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చ్ 23 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు 'చలో అసెంబ్లీ 'కి పిలుపునిచ్చిన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి జిల్లా నేతలు తరలి వెళుతున్న క్రమంలో పోలీసులు అడ్డుకొని అరెస్టు చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ ను ముందస్తుగా కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు నేతృత్వంలో చలో అసెంబ్లీ ప్రోగ్రామ్ను శాంతియుతంగా చేపట్టడానికిబిజెపి నేతలు బయలుదేరితే పోలీసులు జిల్లావ్యాప్తంగా ఎక్కడికక్కడ నాయకులు కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రెండున్నరేళ్లు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను, ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను నెరవేర లేదని మండిపడ్డారు.బడ్జెట్లో విద్య,వైద్య రంగాలకు నామమాత్రం గానే నిధులు కేటాయించి చేతులు దులుపుకుంద



న్నారు.రాష్ట్రప్రభుత్వం అవినీతి, అరాచక ,కమిషన్ల పాలన కొనసాగి స్తుందని ఆయన ఈ సందర్భంగా త్రీవ వ్యాఖ్యలు చేశారు. బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాసు ను పట్టణ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

# పదిర బ్రిడ్జికి ఎట్టకేళకు మోక్షం

**-బస్సులు బారివాహానాలు వెంకటాపురం ఆవునూర్ రామలక్ష్మణపల్లి పదిర నుండి వచ్చిపోయే వాహానాలకు ఏర్పాటు దారి మల్లింపు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 23 :** ఎల్లారెడ్డిపేట మండలం పదిర బ్రిడ్జి వద్ద సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహాదారిలో గుంత ఏర్పడి రోడ్డు కుంగి పోవడంతో గత ఐదు నెలలుగా వాహానాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది.ఎట్టకేలకు అధికారులు సోమవారం బస్సులు భారీ వాహానాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వెంకటాపూర్ నుండి ఆవునూర్ రామలక్ష్మణ పల్లి పదిర గ్రామం నుండి సిరిసిల్ల కామారెడ్డి రహదారి మీదుగా రాకపో రాకపోకలకు ఏర్పాటు చేశారు,అదే విదంగా చిన్న వాహానాలకు పదిర హరిదాసనగర్ గ్రామాల మధ్యగల వంతెన నుండి పెద్దమ్మ గుడి సమీపంలోని సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిగుండా దారి మళ్లింపు ఏర్పాట్లు చేశారు. సిరిసిల్ల కామారెడ్డి రెండు వైపుల వెళ్లే ప్రయాణికులు దీనిని గమనించాలని అధికారులు కోరుతున్నారు.

# 'ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**



**చురకలు ప్రతినిధి కరీంనగర్,మార్చి 23 :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల కు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 233 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు.కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు.త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచవద్దని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే,లక్ష్మీ కిరణ్,ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిబాబు కార్యదర్శిగా సహేందర్ రెడ్డి





**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంథని),మార్చ్ 23 :** మంథని బార్ అసోసియేషన్ కు సోమవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులు గా కె వి ఎల్ ఎన్ హరిబాబు, ప్రధాన కార్యదర్శిగా ముస్కుల సయేందర్ రెడ్డి ఎన్నికైనారు. అదే విధంగా ఉపాధ్యక్షులు గా కేతిరెడ్డి రఘోత్తం రెడ్డి,కార్యదర్శిగా కటుకం శ్రీనివాస్, కోశాధికారిగా సుభాష్,లైబ్రరీ కార్యదర్శిగా రాచర్ల రాజేందర్, సాంస్కృతిక కార్యదర్శిగా ఆర్ల నాగరాజు,ఎక్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సైకం భాస్కర్ రెడ్డి,లోకే రాధాకిషన్,శ్రీలక్ష్మి,శభానాలు ఏకగ్రీవముగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సీనియర్ న్యాయవాదికూ సత్యనారాయణ తెలిపారు.

# ఎక్కడ చూసినా సమస్యలే..! పరిష్కారమెప్పుడో?

**-సమస్యల సుడిగుండంలో హుజురాబాద్**
**-పట్టించుకోని అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు**
**-ప్రజల అవస్థలు**




(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)

రాజకీయాల పురిటిగడ్డ.. పోరాటాల అడ్డ..హుజురాబాద్. దేశ రాజకీయాలను శాసించిన,తల కిందులు చేసిన చారిత్రక నేపథ్యం హుజురాబాద్ కు ఉంది.ఇక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎక్కడవేసిన అన్నడే అన్న చందంగా ఉన్నాయి.ప్రభుత్వం ప్రజాప్రతినిధులు ఇక్కడి ప్రజలు సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సి ఉంది.

**సమస్యలు ఇవే..**

హుజురాబాద్లో కూరగాయాల మార్కెట్ (రైతు బజార్) సుమారు కోటి రూపాయల పైచిలుకు నిధులతో నిర్మాణం ప్రారంభించారు.ఇది అసంపూర్తిగా ఉంది.ప్రజలకు ఉపయోగపడేవిధంగా దీని నిర్మాణం చేయలేదనే విమర్శలున్నాయి.దీని నిర్మాణం ద్వారా వ్యాపారులకు, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు.ఇక్కడ పార్కింగ్ స్థలం కూడా లేదు.డి.సి.ఎం.ఎస్ కాంప్లెక్స్ (వాణిజ్య సముదాయం)లోనూ పార్కింగ్ లకు స్థలం లేక వాహనదారులు, బ్యాంకుకు వచ్చే జనాలు ఇబ్బందులు పడుతున్నారు.ఇక్కడ సులభ్ కాంప్లెక్స్ లేక దుకాణాల యజమానులు, కిరాయి దారులు,మహిళలు నానా అవస్థలు పడుతున్నారు.ఇక్కడ డ్రైనేజి నిర్మాణం కూడా చేయాల్సివుంది.అలాగే నేషనల్ హైవే పై డా.బిఆర్ అంబేద్కర్ సర్కిల్ పెంచడంతో ట్రాఫిక్‌కు నిత్యం అంత రాయం కలుగుతోంది.అంబేద్కర్ కమ్యూనిటీహాలు నిర్మాణం నిలిచి పోయింది.దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి వచ్చే హుజురాబాద్ హనుమాన్ దేవాలయానికి సంక్రాంతి ఉత్సవాల నిర్వహణకు తాత్కాలిక ఛైర్మెన్,కార్యవర్గ సభ్యులను నియమి స్తున్నారే తప్ప పూర్తిస్థాయిలో ఛైర్మన్, కార్యవర్గ సభ్యులను నియమించడం లేదు.స్థానిక పట్టణానికి తూర్పు వైపు రంగనాయకుల గుట్ట ఉంది. అక్కడ పాటి మీద ఆంజనేయస్వామి, జ్ఞాన సరస్వతి దేవాలయం, శిథిలావస్థ లో ఉన్న శివాలయం,సమ్మక్క సారక్క గద్దెలు,జంపన్న వాగు,దుర్గమ్మ, రేణుక ఎల్లమ్మ,పోచమ్మ,మైసమ్మ,గణపతి దేవాలయం ఉన్నాయి.ఇక్కడి నుండి హైవే నిర్మాణం జరుగుతోంది. ప్రభుత్వం ఈ దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాల్సివుంది.హుజురాబాద్ నుండి చిలకవాగు మీదుగా కనుకుల గిద్దె,పాపయ్యపల్లి,ధర్మరాజు పల్లి గ్రామాలు ఇంకా మిగతా గ్రామాలకు వెళ్లాలంటే బ్రిడ్జి వర్షాకాలంలో నీట మునిగి ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు.దీని నిర్మాణం చేయాల్సివుంది .ప్రతి వర్షాకాలం మామిండ్ల వాడ జలమయం అవుతోంది.దిగువన ఉన్న మామిండ్ల వాడ మీదుగా నాలా మళ్లించారు. జమ్మికుంట రోడ్ ఎత్తు పెరగడంతో మామిండ్ల వాడ లోతట్టు ప్రాంతంగా మారింది.అయితే అధికారులు బోర్నపల్లి రోడ్‌లో నుండి ఎల్ఐసి మీదుగా వచ్చే వరద నీటిని మామిండ్ల వాడకు రాకుండా అడ్డుకట్ట వేయాలి.సిటీ సెంట్రల్, రిలయన్స్ స్టోర్ ముందు మూలమలుపు నుండి ఉన్న పెద్ద నాలాను మామిండ్లవాడ మీదుగా మరలిస్తున్నారు. దాన్ని పూర్తిగా మూసివేసి అదే నాలనుసివిల్ హాస్పిటల్ మూల వైపుగా పెద్ద నాలాను నిర్మిస్తే మామిండ్ల వాడ జలమయం కాకుండా కాపాడు కోవచ్చని అక్కడి వార్డు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. బస్ స్టాండ్ ప్రాంగణంలో మునిసిపల్ కాం ప్లెక్స్ ముందు అస్తవ్యస్తంగా పార్కింగ్, పాదచారులకు నడవడానికి దారి లేకుండా ఉంది.రోడ్డుకు ఇరువైపులా ఫుట్పాత్ నిర్మాణం విషయమై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని దుకాణ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కరీంనగర్ నుండి వచ్చే వాహనాలు హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మూలమలుపు ప్రమాదకరంగా ఉంది.వేగంగా కరీంనగర్ వైపు నుండి వచ్చే భారీ వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయి.ఇప్పటికీ పదుల సంఖ్య లో ప్రమాదాలు అక్కడ జరిగాయి. అక్కడే ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కూడా ఉంది.అయిన ప్పటికీ ఇక్కడ ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులు,స్పీడ్ బ్రేకర్లు అధికారులు ఏర్పాటు చేయలేదు.పట్టణ శివారులోని గణేష్‌నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ నివాసాలు జిప్లస్‌టు ప్రతిపదికన నిర్మించినప్పటికీ ఇప్పటికీ లబ్ధిదారులకు పంపిణీ చేయలేదు.ఆర్థికంగా వెనుకబడిన ఎంతోమంది డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారు. ఎవరైనా మృతి చెందితే నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఇంటి ముందు శవాన్ని ఉంచలేని పరిస్థితి ఉంది. కిరాయి ఇంట్లో ఉన్నవారు ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు లేక ఇక్కడి చదువుకున్న యువత వలస జీవులుగా దూర ప్రాంతాలకు ఉపాధి నిమిత్తం వెళు _న్నారు.కొందరు విద్యార్థులు యువత దురలవాట్లకు బానిసలు అవుతున్నారు. ఇంకొందరు స్థాయికి మించి అప్పులు చేసి జల్సాలు చేసే పరిస్థితి ఉంది. అలాగే పట్టణంలో కోతుల బెడద తీవ్రంగా ఉంది.గుంపులుగా వస్తున్న వానర సైన్యాలు ప్రతిరోజు దాడులతో ప్రజలపై దాడులు చేస్తూ.. భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇలా సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు పరిష్కారాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# బడ్జెట్‌లో ప్రభుత్వాలు బీసీలకు మొండిచేయి

**-టీఆర్పీ నాయకుల ధర్నా**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 23 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌లో బీసీలకు తగిన నిధులు కేటాయించలేదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యవర్గం మరియు రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారు ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో జిల్లా నాయకత్వం ఆధ్వర్యం లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా హాజరయ్యారు.పార్టీ నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి, కన్లకు గంతలు కట్టుకొని నగరంలో గితభావన్ చౌరస్తా నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాకు దిగి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు.పోలీసులు అప్రమత్తమై పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చేసి నగరంలో ఉన్న సిటీ పోలీస్ ట్రెనింగ్ సెంటర్ కి తరలించారు.అనంతరం టీఆర్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మీడియా తో మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్‌లో బిసిలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని,అట్టి దొంగ హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందనే విషయాన్ని రేవంత్ గుర్తుతెచ్చుకోవాలని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రతి ఏడాది బీసీల అభివృద్ధికి 20,000 కోట్లు కేటాయిస్తామని ప్రకటించి నప్పటికీ, ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం 12,000 కోట్లకే పరిమితం చేయడం అన్యాయమని, బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పి పక్కన పెట్టడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. గత కొన్నేళ్లుగా రాష్ట్రంలో 60% ఉన్న బీసీలకు బడ్జెట్‌లో కేవలం 3.86% మాత్రమే కేటాయించి అందులో పక్కా ఖర్చు చేసేది 1% మాత్రమే అని చెప్పుకొచ్చారు.అధిక శాతం ఉన్న బిసిలకు బడ్జెట్ విషయంలో న్యాయానికి విరుద్ధమని మండిపడ్డారు.బిసిలకు 51% బడ్జెట్ కేటాయించాల్సి ఉండగా, ప్రభుత్వం కేవలం అంకెల గారడీతో ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపిం చారు. రాష్ట్ర క్యాబినెట్‌లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేదని,16మంది మంత్రుల్లో కేవలం ముగ్గురు మాత్రమే బీసీ వర్గానికి చెందినవారని పేర్కొన్నారు.అదే సమయంలో తక్కువ శాతం ఉన్న వర్గాలకు అధిక ప్రాతినిధ్యం ఇవ్వడం అన్యాయమని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వాన్నీ నడిపించే రవ్వంత రెడ్డికి సిగ్గుషేరం ఉంటే బిసిలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షాన తెలంగాణ రాజ్యాధికారపార్టీ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతా మని మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ధ్యక్షులు గంగిపెల్లి అరుణ,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా,జిల్లా ఉపాధ్యక్షుడు ఇరగదిండ్ల సురేశ్,మైనార్టీ ప్రెసిడెంట్ వాజిద్, ప్రధాన కార్యదర్శి అంకుష్,యూత్ ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్,టౌన్ ప్రధాన కార్య దర్శి ఎగుర్ల రమేష్, మండల అధ్యక్షులు ఓర్సు రాజు, చెరుకు పైడయ్య,అమ్మిగళ్ల కుమార్, కిరణ్,ఇశ్రత్ శవాలి,కనుమల సరిత, విమల,చిగుర్ల మోహన్,కోట సమ్మయ్య, కొప్పుల వెంకటేష్,ఓర్సు కార్తీక్, దండు గల మోహన్,సల్లంగుల రాము, కృష్ణ, సత్తిష్,విజయ్,వంశీ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మార్చి 23 :** మానకొండూరు మండలం ఈదులగట్టెపల్లి వద్ద ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పరిశీలించారు.ఈ సందర్భంగా సర్వీస్ రోడ్డు నిర్మించే అంశంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ సర్వీస్ రోడ్డు నిర్మించే అంశంపై సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామస్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ ఆర్డిఓ మహేశ్వర్ నేషనల్ హైవే అథారిటీ అధికారులు స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపికి ఆహ్వానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 23 :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ ను ఉగాది పురస్కారాలు 2026 కు సంకే రాజేష్ ఆహ్వాన పత్రం అందజేశారు.మార్చి 28న గోదావరిఖనిలోని ఆర్కే గార్డెన్‌లో సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించే నల్ల వజ్రం మరియు ఉగాది పురస్కారాలు అవార్డుల ప్రధాన ఉత్సవ ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించారు.

## ఈనెల 28న నల్లవజ్రం అవార్డుల ప్రధానోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (గోదావరిఖని) మార్చి 23 :** ఈనెల 28న నల్ల వజ్రం అవార్డుల ప్రధాన ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకు లు తెలిపారు.హైదరాబాద్ తారా ఆర్ట్స్ అకాడెమీ సాంస్కృతిక,సామాజిక, సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28, 29 తేదీలలో గోదావరిఖని ఆర్ కె గార్డెన్స్‌లో నల్లవజ్రం అవార్డ్స్,ఉగాది పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు కార్య నిర్వహణ కమిటీ కన్వీనర్, ఇప్టా జాతీయ సమితి సభ్యులు కే.స్వామి తెలిపారు. సోమవారం స్థానిక తిలక్ నగర్ లో నిర్వహించిన నిర్వహణ కమిటీ సమావేశంలో సీనియర్ కళాకారులు మేజిక్ రాజా తో కలిసి ఆయన మాట్లాడారు. స్థానిక కళాకారుడైన అకాడెమీ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ కోల్ బెల్ట్ ప్రాంత కవులు, కళాకారులు, క్రీడాకారులు, పలు రంగాలలో ప్రతిభ కలిగిన వారిని సత్కరించే ఉద్దేశంతో 2021లో మాజీ ప్రధాని పివి నరసింహారావు శత జయంతి ఉత్సవాలు, 2023లో సుమారు 125 మందికి నల్లవజ్రం పురస్కారాలను ప్రదానం చేయడం జరిగిందన్నారు. ఈమారు సుమారు 60 మందిని ఎంపిక చేసి, ఉగాది పురస్కారాలు,నల్లవజ్రం అవార్డులు ఇవ్వనున్నామని,ఈ పురస్కారాల ప్రదానోత్సవం ప్రతియేటా కొనసాగించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఘంటాడి క్రిష్ణ సంగీత విభావరి,సినీ,టీవీ నటీనటులు పాల్గొం టారని,స్థానిక ఎమ్మెల్యే,మేయర్,సిపి,న్యాయమూర్తి,కలెక్టర్‌ను ఆహ్వానించినట్లు తెలిపారు.పురస్కార గ్రహీతలు కుటుంబసమేతంగా రావాలని,స్థానిక ప్రజా ప్రతి నిధులు,కవులు,కళాకారులు,కార్మిక నాయకులు,వ్యాపార,వాణిజ్య వర్గాలుహాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశం లో నిర్వహణ కమిటీసభ్యులు దయానర్సింగ్,చంద్రపాల్,జనగామ రాజనర్సు పాల్గొన్నారు.

# హరీష్‌రావు కృషివల్లే ఈ ఆయిల్ ఫామ్ కర్మాగారం

## -బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి శ్రావణ్ కుమార్



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, మార్చి 23 :** సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ప్రారంభించిన ఆయిల్ పామ్ పరిశ్రమ నాటి మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు కృషివల్లే వచ్చిందని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... హరీష్ రావు కృషి ఫలితంగా ఏర్పాటైన ఆయిల్ ఫామ్ కర్మాగారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించి సభా వేదిక నుండి అబద్దాలు చెప్పారని మండిపడ్డారు. పరిశ్రమకు పునాది రాయి వేసింది, రైతులను చైతన్యం చేసింది బి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు. మంత్రి హరీష్ రావు నాడు ఈ పరిశ్రమ ఏర్పాటుకు కేంద్రానికి లేఖ రాసారని తెలిపారు. నాడు తేమ తక్కువగా ఉన్న కారణంగా అధికారులు వద్దన్నారని, కానీ కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో రంగనాయకసాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మాణం జరిగి గాలిలో తేమ శాతం పెరిగిందని, హరీష్ రాజు విజ్ఞప్తి మేరకు అధికారులు మరోసారి సర్వే చేసి తేమ పెరిగిందని, పామాయిల్ తోటలు సాగు చేయొచ్చని సిఫార్సు చేసారని అన్నారు. హరీష్ రావు స్వయంగా రైతుల వద్దకు వెళ్లి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చి పామాయిల్ సాగును చేయించారని ప్రశంసించారు. పేద ప్రజల నివాసాలు కూల్చడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన వాటిని కూల్చడం తప్ప ఈ ప్రభుత్వానికి కొత్తగా నిర్మించే చిత్తశుద్ధి లేదని శ్రావణ్ విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే హామీలు నెరవేరుస్తామని డబ్బాలు కొట్టిన ఈ చేతగాని ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచిన అమలు చేయడం లేదని దుయ్యబట్టారు.

# కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నాగులమ్మ

## -వైభవోపేతంగా నాగులమ్మ జాతర మహోత్సవం



**చురకలు ప్రతినిధి కోరుట్ల మార్చి 23 :** కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నిలిచే కోరుట్ల మండలం లోని నాగులపేట నాగులమ్మ జాతర మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.భారీ సంఖ్య లో భక్తులు తరలివచ్చి నాగులమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ జాతర మహోత్సవం లో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని భక్తిప్రపత్తులతో అమ్మవారిని దర్శించు కొని మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా అర్చకులు బ్రహ్మన్నగారి శంకర్ శర్మ బ్రహ్మన్నగారి కిషన్ శర్మ వేదోక్తంగా పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు.అనంతరం భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జువ్వాడి కృష్ణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగులమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ మంతెన గంగనర్సయ్య నవీన్ రెడ్డి స్వామి వెంకటి వెంకటేష్ గౌడ్ శంకర్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# షాహిద్ భగత్ సింగ్‌కు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 23 :** షాహిద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సోమారం జగిత్యాల పట్టణంలోని మోచిబజార్లో గల భగత్ సింగ్ విగ్రహానికి భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు ఆధ్వర్యంలో ప్రయాగ్జ్ నుంచి తెచ్చిన గంగాజలంతో శుద్ధిచేసి పూలమాలలు వేసి పుష్పాభిషేకంతో నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం,చిట్ల గంగాధర్ లు మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర ఉద్యమంలో గొప్ప విప్లవకారుడని, విప్లవం వర్ధిల్లాలనినినాదం ఇచ్చాడని, కేవలం 23 సంవత్సరాల వయసులోనే భారత దేశ స్వేచ్ఛ స్వాతంత్రం కోసం ఉరితాడును ముద్దాడిన త్యాగశీలని, దేశభక్తుల కుటుంబంలో జన్మించిన భగత్ సింగ్ చిన్నతనం నుండి దేశభక్తి ఆంగ్లేయులు ఎదిరించాలని ఆలోచన కలిగి ఉండేవారన్నారు. విప్లవకారుల చర్యలను అనచడానికి బ్రిటిష్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టానికి వ్యతిరేకంగా కేంద్ర శాసనసభలో బాంబులు విసిరి కరపత్రాలు వెదజల్లి తన నిరసన తెలియజేశారని, భగత్ సింగ్ తో పాటు రాజ్ గురు సుఖదేవ్ లకు ప్రభుత్వము ఉరిశిక్ష విధించిన ఉరికొయ్యలను ముద్దాడి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భరతమాత ఒడిలో తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన యోధులను కొనియాడారు. వీరి బలిదానం నాటి అనేక మంది యువకులకు స్వాతంత్ర స్ఫూర్తిని కలిగించిందని, నేటి యువత కూడా వీరిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను కొనసాగించాలని మాతృ దేశ రక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అరవ లక్ష్మి, కార్యదర్శి సింగం, గంగాధర్, వేముల దేవరాజం, నరేందుల శ్రీనివాస్, మామిడాల రాములు, నల్ల రవి, కండ్లపల్లి రాజేశ్వరరావు, సింహరాజు సూర్యనారాయణ, గాధసు భూమన్న, కాసారపు లక్ష్మీనారాయణ, బొందుకూరీ శ్రీనివాస్, కొత్తకొండ బాలన్న, తునికి అంజన్న, రవి, సిరిపురం గంగారం, ఆర్ఎస్ఎస్ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘ భవనానికి ఎమ్మెల్యే భూమి పూజ



**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 23 :** జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట గ్రామంలో రూ.10 లక్షల నిధులతో మహిళా సంఘం భవన నిర్మాణానికి సోమవారం నాడు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు.అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే వారి ఇంటి దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోడిసెల గంగాధర్, ఉప సర్పంచ్ ఊరేడి గంగాధర్ ,మండల నాయకులు కొలుగోరి దామోదర్ రావు, బాలముకుందం, నక్కల రవీందర్ రెడ్డి, రౌతు గంగాధర్, ఆలయ కమిటీ చైర్మన్ పోగుల నారాయణ, ఎంపీఓ వాసవి, ఏఈ విజయ్ ,ఆర్ ఐ నరేందర్, ఏపిఎం రాజయ్య,సిసి సురేశ్,మహిళా సంఘం అధ్యక్షురాలు కళావతి,గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

# కవయిత్రి సింగం పద్మకు ఉగాది పురస్కారం




**చురకలు విలేకరి,జగిత్యాల,మార్చి 23 :** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం సభ్యురాలు ప్రముఖ కవయిత్రి సింగం పద్మకు ప్రముఖ సినీ హాస్య నటులు బాబు మోహన్ చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందజేశారు.హైదరాబాద్ పద్మశాలి టెక్స్ టైల్స్ మరియు లైఫ్ స్టైల్ ఎక్స్ పో ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని కెబిఆర్ క్షన్వెన్షన్ హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి అందజేశారు.ఈ అవార్డు సాహిత్య పరంగా నాకు మరింత బాధ్యత పెంచిందని సింగం పద్మ అన్నారు. ఈ అవార్డు పట్ల కళాశ్రీ అధినేత గుండేటి రాజు,అడ్మిన్స్ అయిత అనిత, మద్దెల సరోజన,లక్కరాజు శ్రీలక్ష్మీ,ములస్తం లావణ్య,మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్,రుద్రాంగి కమల తదితరులు అభినందించారు.

# పదో తరగతి పరీక్షల కేంద్రం మార్పుతో గందరగోళం


## -స్కూల్‌కు బదులుగా కాలేజీలో పరీక్షల నిర్వహణ




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 23 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీనిధి హైస్కూల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని అధికారుల అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా శ్రీచైతన్య జూనియర్ కాలేజికి బదలాయించడం సోమవారం గందరగోళానికి దారి తీసింది. శ్రీనిధి స్కూల్లో పదో తరగతి పరీక్షలు రాయడానికి వచ్చిన విద్యార్థులు అక్కడ ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని పరీక్ష రాసే సమయానికి, ఏలాంటి ముందస్తు సమాచారం లేకుండా శ్రీచైతన్య జూనియర్ కాలేజి మార్చడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయమై జిల్లా విద్యాధికారి కె.రామును వివరణ కోరగా పరీక్ష కేంద్రం మార్పు అంశం తమ దృష్టికి వచ్చిందని, బాధ్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని, ఈ ఘటనపై పూర్తి విచారణకు ఆదేశించామని తెలిపారు.

# ఏసిటిఓలకు గజిటెడ్ హోదా వెంటనే కల్పించండి

చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 23 : సీఎం రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు కు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ తన రక్తముతో లేఖలు రాయడం జరిగింది.సోమవారం తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో అప్పటి తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ అజయ్ మిశ్రా తో పాటు అప్పటి ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ ఏ అనిల్ కుమార్ లకు వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా వెంటనే కల్పించాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ల గ్రూప్2లో డిప్యూటీ తాసిల్దార్ ఎస్ టి ఓ సబ్ రిజిస్ట్రార్ కోపరేటివ్ రిజిస్ట్రర్ మున్సిపల్ కమిషనర్ వెహికల్ ఇన్స్పెక్టర్ లతోపాటు ఏ సి టి ఓ గ్రూప్ 2 పరిధిలో వస్తారు కానీ ఏ సి టి ఓ తప్ప మిగిలిన డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న వీరందరూ గజిటెడ్ హోదా పొంది ఉన్నారు అప్పటినుండి ఇప్పటివరకు ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా కల్పించాలని దాదాపు పది సంవత్సరాలుగా సుదీర్ఘంగా టిసిటిఎన్జీవో సంఘం పక్షాన పోరాటం చేయటమే జరుగుతుంది ఏ సి టి ఓ లకు గెజిటెడ్ హోదా ఇవ్వచ్చని తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన మొట్టమొదటి పి ఆర్ సి కమిషన్ రికమెండేషన్ చేసింది జీడి సర్వీసెస్ తో పాటు లా తో పాటు ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ కూడా ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా వెంటనే ఇవ్వండి అని వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు తో



పాటు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు కూడా రికమండేషన్ చేస్తూ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ బట్టి విక్రమార్క కు ఫైల్ పంపించటం జరిగింది వెంటనే ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా వెంటనే ఇవ్వండి అని రాష్ట్ర మంత్రులు దాసరి సీతక్క కొండ సురేఖ పొన్నం ప్రభాకర్ తో పాటు 34 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బిజెపి పార్టీ ఎమ్మెల్యేలు 5 మజిలీస్ పార్టీ 6 ఎమ్మెల్యేలు 2 ఎమ్మెల్సీలు మజిలీస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ సిపిఐ పార్టీ శాసనసభ పక్ష నాయకుడు సాంబశివరావు తో పాటు భారతీయ రాష్ట్ర సమితి పార్టీ 5 ఎమ్మెల్యేలు ఇంత మంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఏ సి టి ఓ లకు గెజిటెడ్ హోదా వెంటనే కల్పించండి అని లేఖలు రాశారు అయినప్పటికీ కూడా ఇప్పటివరకు ఏ సి టి ఓ లకు గెజిటెడ్ హోదా ఇవ్వకపోవడం చాలా అన్యాయమని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కావున వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు చొరవ తీసుకొని వెంటనే ఏ సి టి ఓ లకు గజిటెడ్ హోదా వెంటనే ఇప్పించాలని టిసి టిఎన్జీవో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ తన రక్తముతో రాసిన లేఖలలో విజ్ఞప్తి చేశారు ఇప్పటికైనా ఏసీటీ ఓ లకు గజిటెడ్ ఇవ్వకపోయినట్టయితే బాబా సాహెబ్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం ఎదుట అమర నిరాహార దీక్ష చేపట్టడానికి కూడా వెనుకడుగు వేసేది లేదని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై ఒక్క పైసా ఆర్థికంగా బరువులేని సమస్య పది సంవత్సరాల నుండి పరిష్కారం కాకపోవటం చాలా బాధాకరమైన విషయమని ఇప్పటికైనా తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖలో పనిచేస్తున్న 537 మంది ఏసిటిఓ లకు గజిటెడ్ హోదా కొరకు ఎక్కడికి వరకైనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు.

# మున్సిపల్ ఎన్నికలతో బిజెపి-ఎమ్మెల్యే గంగుల బంధం బయటపడింది

**-పూల పాన్పులో పెట్టి బిజెపికి మేయర్ గిఫ్ట్ ఇచ్చిన గంగుల**

**-కోట్లాది రూపాయలు దండుకొని బిజెపి ఎదుగుదలకు ఎమ్మెల్యే పరోక్ష సహకారం**

**-66డివిజన్లలో పోటీచేసిన కాంగ్రెస్ 14, బిఆర్ఎస్ 9సీట్లకే ఎలా పరిమితం అయ్యాయి**

**-ఈద్ మిలాప్ కార్యక్రమంలో ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ వ్యాఖ్యలు**




చురకలు విలేఖరి,కరీంనగర్, మార్చి, 23 :

మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బిజెపికి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ఉన్న ఫెవికాల్ బంధం బయటపడిందని, రాజకీయ ప్రయోజనాల కోసమే బిజెపికి చెందిన మంత్రితో, లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని, డిలిమిటేషన్ లో డివిజన్లను, బిజెపికి అనుకూలంగా చేయించి, మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్లో పూల పాన్పులో పెట్టి బిజెపికి మేయర్ గిఫ్ట్ ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కే దక్కుతుందని, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఎద్దేవా చేశారు. సోమవారం నగరంలోని ఎంఐఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడారు.మున్సిపల్ ఎన్నికలకు ముందు మెజార్టీ బిఆర్ఎస్ కార్పొరేటర్లను బిజెపిలోకి పథకం ప్రకారం పంపించి,ఫలితాలు వచ్చాక కోట్లాది రూపాయలను,రేకుర్తి ప్రాంతంలోని ఒక ఫంక్షన్ హాల్ వేదికగా,బిజెపి వద్ద దండుకొని కరీంనగర్ సిటీలో బిజెపి ఎదుగుదలకు, ఎమ్మెల్యే గంగుల పరోక్షంగా సహకారాన్ని అందించారని ఆరోపించారు. 66 డివిజన్ల లో పోటీ చేసిన కాంగ్రెస్ 14స్థానాల్లో, 44మంది కార్పొరేటర్లతో ఉండి, 66స్థానాల్లో పోటీ చేసిన బిఆర్ఎస్ కేవలం 9స్థానాలతో సింగిల్ డిజిట్కు ఎలా పరితమైందని ప్రశ్నించారు.ఇవన్నీ ముస్లిం సమాజం గమనించాలని కోరారు.ప్రజా తీర్పును శిరసావహించి గెలిచిన,ఓడిన ఎంఐఎం నిత్యం ప్రజల్లో ఉండి, సమస్యల సాధన కోసం అలుపెరుగకుండా పోరాటం చేస్తుందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించినట్లు తెలిపారు.నగరంలోని కొన్ని డివిజన్లలో పార్టీ బలహీనంగా ఉన్న చోట డివిజన్ కమిటీలను హైకమాండ్ ఆదేశాల మేరకు మార్పులు చేర్పులు చేస్తామన్నారు. 6సంవత్సరాల్లో లక్షలాది రూపాయలు ఖర్చుచేసి పార్టీని,అందరి సహకారంతో బలోపేతం చేశామన్నారు.కరీంనగర్లో దారుస్సలామ్ ఏర్పాటు చేసి,ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు.త్వరలో జరుగబోయే పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థులు విజయం సాధించాలని ఆకాంక్షించారు.తమ విజ్ఞప్తి మేరకు పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం డివిజన్లలో ఏర్పాట్లు చేసి,ఈద్గాలలో సైతం సకల ఏర్పాట్లు చేసిన,కాంగ్రెస్ ప్రభుత్వానికి,జిల్లా కలెక్టర్కు,మున్సిపల్ కమిషనర్కు, పోలీసు కమిషనర్కు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, జాయింట్ సెక్రెటరీ హాఫీజ్ యూసుఫ్, ఆతిన,ఇబ్రహీం,కార్పొరేటర్ మాజిద్ హుస్సేన్,నాయకులు అజర్ దబీర్, బాబుజానీ,వాజిద్ అలీఖాన్,తాజుద్దీన్, సాజిద్ సురేశ్,సుధాకర్,సలీం తదితరులు పాల్గొన్నారు.


# భారతీ తీర్థ మాశ్రయే

**-చైత్ర శుద్ధ షష్టి భారతీ తీర్థ స్వామి వర్ధంతి**

**-భారతీ కరుణా పాత్రం భారతీ పద భూషణం !**

**-భారతీ పదమారూఢం భారతీ తీర్థ మాశ్రయే !!**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**



అద్వైత మత స్థాపనాచార్యులైన ఆది శంకరులు తూర్పున జగన్నాథంలో "గోవర్ధన మఠం" పశ్చిమాన ద్వారకలో "శారదా మఠం", ఉత్తరాన కేదారంలో జ్యోతిర్మఠం", దక్షిణాన శృంగేరి యందు "శృంగగిరి మఠం" స్థాపించి మత కార్యనిర్వహణార్థం దేశం నలు చెరుగులా సంచరించి అద్వైత తత్వాన్ని వివరించి, దిగ్విజయ యాత్ర కొన సాగించారు. దుష్టాచారాలను నశింప చేసేందుకే కైలాస నాథుడే ఆది శంకరుని రూపంలో అవతరించారని "శివన్యాసం" స్పష్టపరుస్తున్నది. ఆదిశంకరులు స్థాపించిన శృంగగిరి మఠానికి 1989 నుండి తంగిరాల సీతారామ ఆంజనేయులు 38వ పీఠాధిపతి భారతీ తీర్థ స్వామి కాగా, అయన ఉత్తరాధికారిగా కుప్పా వేంకటేశ్వర ప్రసాద శర్మ "విధుశేఖర భారతీ తీర్థ స్వామి"గా 23వ జనవరి 2015న నియమింప బడి జైత్ర యాత్రలు కొనసాగి స్తున్నారు.కర్ణాటక రాష్ట్రం జిల్లాలోని శ్రీశృంగేరీ శారదాపీఠం అధిపతిగా 36వ జగద్గురుగా శ్రీశ్రీశ్రీ భారతీ తీర్థ మహాస్వామి ఆదిశంకరుల లక్ష్య సాధన పరంపరను కొనసాగి స్తున్నారు. మోములో ప్రశాంతత, కన్నులలో కరుణ, పలుకులో నిరంతర ప్రసన్నతతో మహాస్వామి అనుగ్రహ భాషణం చేస్తుంటే అమృతపు జల్లు కురిసినట్లని పిస్తుంది. 1గుంటూరు జిల్లా,పల్నాడు ప్రాంతంలో నాగులేరు నదీ తీరాన ఉన్న అలుగు మల్లిపాడు గ్రామంలో వైదికాచార కుటుంబంలో కృష్ణ యజుః శాఖీయులు,ఆపస్తంబ సూత్రులు, కుత్స గోత్రులు తంగిరాల వేంకటేశ్వరా వధాని, అనంత లక్ష్మమ్మ దంపతులకు 1951 ఏప్రిల్ 11న స్వామివారు శ్రీ ఖరనామ సంవత్సరం చైత్ర శుద్ధ షష్టి నాడు జన్మించారు. వేదాధ్యయనం తండ్రి వద్ద ప్రారంభించి, తరువాతి కాలంలో ప్రతాపగిరి శివరామశాస్త్రి వద్ద సంస్కృతాంధ్రాల్ని నేర్చుకున్నారు. చిన్నతనంలోనే సంస్కృతంలో మంచి ప్రావీణ్యం గడించి విద్వాంసుల మన్ననలు పొందారు. ఏకసంథాగ్రాహియై సంహిత, బ్రాహ్మణ, ఆరణ్యకంలను అభ్యసించి జిల్లా వేద ప్రవర్తక విద్వత్పరిషత్తు వారి వేద పరీక్షల్లో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. 1961 సంవత్సరంలో శ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామి దర్శన సమయంలో భారతీ తీర్థ సంస్కృత భాషను తిలకించి విశిష్ట పురస్కారం ఇచ్చారు. మహాస్వామి వారు ఉజ్జయినిలో, చాతుర్మాస్య వ్రతం జరుపుచుండగా అక్కడకు చేరిన సీతారామాంజనేయులు తనను శిష్యునిగా స్వీకరించమని ప్రార్థించారు. మహాస్వామి అను గ్రహంతో స్వామివారి శిష్యునిగా ఏడెనిమిది సంవత్సరాల్లో కృష్ణయజుర్వేదాలు, న్యాయ, వ్యాకరణ, పూర్వోత్తర, మీమాంసాది శాస్త్రాలలో పరిపూర్ణ పాండిత్యం గడించారు.మేధాశక్తిని, సత్ప్రవర్తనను, శాస్త్ర పాండిత్యంలను పరీక్షించుచున్న పీఠాధిపతులు ఆయన మీద వాత్సల్యం కలిగి శ్రీ శారదాదేవి అనుమతితో శ్రీ శృంగేరి శంకర పీఠానికి ఉత్తరాధిపతిగా నియమించవలెనని ఆనంద నామ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ ద్వాదశి (1974 నవంబరు 11 న) నాడు నిర్ణయించారు. ఆనాడు వేలాది భక్తుల సమక్షంలో వారికి సన్యాసాశ్రమం అనుగ్రహించి "శ్రీ భారతీ తీర్థ" అనే ఆశ్రమ నామధేయం ఇచ్చారు. అభినవ విద్యాతీర్థ మహాస్వామి వారు 1989 సెప్టెంబరు 21న బ్రాహ్మీ భావనం పొందారు. ఆ తరువాత భారతీ తీర్థ మహాస్వామి శుక్ల నామ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ పంచమి గురువారం 1989 అక్టోబరు 19న 36 వ జగద్గురు శంకరాచార్యగా పీఠాధిపతులు అయినారు. నాటినుండి ధార్మిక కార్యానురక్తులైన భక్తుల అభ్యర్థ నలను మన్నించి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాలలో విజయ యాత్ర జరిపి భక్తులను అనుగ్రహి స్తూ వచ్చారు.ప్రస్తుతం భారతీ తీర్థులవారు పీఠాధిపతి కాగా, శ్రీ విధుశేఖర భారతీ స్వామి వారు ఉత్తరాధికాదిగా ఉన్నారు. ఆది శంకరుల ఆశయాలను సఫలం చేయడమే జీవిత పరమ లక్ష్యంగా, పరమాచార్య... శృంగేరిలో, చుట్టుపక్కల నివసించే వారికి వైద్యసౌకర్యాలు కల్పించాల నే సంకల్పంతో తమ గురువులు స్థాపించిన శారదా ధన్వంతరీ వైద్యశాల అన్ని విధాల అత్యాధునికమైన వైద్యశాల అయ్యేటట్లు చేశారు. శృంగేరికి వచ్చే భక్తులకు, యాత్రీకులందరికీ ప్రసాద రూపంగా ఉచిత భోజన వ్యవస్థను ఏర్పాటు చేయించారు. మఠాన్ని కేవలం ధార్మిక కార్యక్రమాలకు మాత్రమే కాకుండా అనేక సామాజిక కార్యక్ర మాలను కూడా వేదికగా తీర్చిదిద్దారు.

**బాలలు, యువత క్రమశిక్షణను**

ఎప్పుడూ కోల్పోకూడదనీ, స్వధర్మాన్ని నిలబెట్టుకోవడం వల్లనే సనాతన ధర్మం పదికాలాల పాటు నిలబడుతుందంటారు. యువత ఎప్పుడూ అదుపు తప్పి ప్రవర్తించ కూడదనీ, బాల్యంలోనే బీజాలు పడాలంటారు.పెద్దలు పిల్లలకు నైతిక, పౌరాణిక కథలను చెప్పడం, వారికి మన దేశ ఘన వారసత్వాన్ని, సాంస్కృతిక విలువలను బోధించడం వల్ల ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయాలు రక్షింప బడాలంటారు మహాస్వామి.